# మాయా కాయమురా

మాయా కాయమురా
మమతలలో
పడి చెడితివిగదరా ||మాయా||

అడియాసలతో పడుటేగానీ
కట్టుకుపోయే దేమిటిరా జీవా ||మాయా||

కట్టెబొగ్గులో కాలేటప్పుడు
గవ్వరాదురా నీ వెంబడినీ
ఏటికి నీ యారాటంబింకా ||మాయా||

ఎపుడో ఏమో ఎరుగుమురా
త్వరపడరా కడతేరెడు
గతి కనుగొనరా జీవా ||మాయా||